క్లుప్తంగా

ధ్యానంతో ఒత్తిడి దూరం



హ్యాపీనెస్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, టీచర్లు

శ్రీకాకుళం కల్చరల్: ధ్యాన ప్రక్రియలతో ఒత్తిడి దూరమవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు అన్నారు. గురువారం బలగలోని ఆదిత్య విద్యాలయంలో జరిగిన హ్యాపీనెస్ కోర్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పండిట్ రవిశంకర్ గురూజీ అందించిన అపారమైన జ్ఞానం, సుదర్శన క్రియలతో ఆరోగ్యం, ఆనందానికి అవధులు ఉండవన్నారు. చిట్టి జనార్దన్‌దాస్ మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేస్తే ఆరోగ్యవంతమైన జీవితం పొందవచ్చన్నారు. అనంతరం ప్రాణాయామం, యోగాసనాలు, సుదర్శన క్రియ, భస్త్రిక ప్రాణాయామం, ఉజ్జయి శ్వాస, సూర్య నమస్కారాలను నేర్పించిన ఏఓఎల్ టీచర్ దేసూళ సురేంద్ర, అమ్మన్నాయుడులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీ సభ్యులు రవిశంకర్, చౌదరి శ్రీనివాస్, గేదెల ఉమాదేవి, ప్రిన్సిపాల్ దేసుళ రమేష్‌బాబు, కరస్పాండెంట్ చిట్టి రాము, టీచర్ గోవింద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



తక్షణసాయం రూ.10 వేలు అందజేస్తున్న సర్పంచ్ రాంబాబు

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు పంచాయతీ కాళింగపేట గ్రామానికి చెందిన ఎన్ని రమణ ఇటీవల మృతి చెందారు. వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలను మృతుని భార్య ప్రభావతికి గురువారం సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు అందజేశారు. సచివాలయ సంక్షేమ సహాయకులు హరికృష్ణ ఉన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: మండలంలోని ఎస్‌ఎంపురం పంచాయతీలో మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలను కచ్చితంగా పాటించాలని గుత్తేదారులకు సూచించారు. స్థానిక నాయకులు కోన సూర్యారావు, కూన అప్పలనాయుడు, అలికాని భాస్కరరావు, బి.ఈశ్వరరరావు తదితరులు పాల్గొన్నారు.

సరుకులన్నీ ఒకేసారి అందజేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జి.సిగడాం: అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులన్నీ ఒకేసారి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావుకు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం వినతిపత్రం అందించారు. గత మూడు నెలల నుంచి బియ్యం, పప్పు ఇవ్వలేదని, సంబంధిత డీలర్లు మాత్రం ఈకేవైసీ వేయించుకుని, నూనె మాత్రం అందించారన్నారు. మిగితా సరుకులు ఇవ్వకపోవడంతో చిన్నారులకు మెనూ ఎలా అమలు చేస్తామన్నారు. సరుకుల సరఫరాపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, కేంద్రాలకు సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. కార్యకర్తలు కుప్పిలి ఉమామహేశ్వరి, రేగిడి చంద్రమౌళి, చిత్తిరి జ్యోతి, కె.శాంతి, బి.అనురాధ, బి.రమణమ్మ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శన



నృత్యాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలోని బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా 2200 మంది సుహాసినిలతో పూజలు నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో మహిళలను అమ్మవారిలా అలంకరించి 64 ఉపచారాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన అజయ్‌కుమార్ బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది.

ప్రజల్లోకి సంక్షేమ పాలన



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- నాలుగన్నరేళ్లలో ఏం చేశామో వివరిద్దాం
- సమష్టిగా పనిచేసి మళ్లీ గెలుద్దాం
- రూరల్ నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లతో మంత్రి ధర్మాన



మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం అరసవల్లి కూడలిలోని సన్‌రైజ్ హోటల్‌లో శ్రీకాకుళం రూరల్ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లతో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా ఒకే సిద్ధాంతం, ఒకే పార్టీ, ఒకే నాయకత్వం అన్న నినాదంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్న విధానం, ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలన్న విషయంపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, గృహసారథులకు దిశా నిర్దేశం చేశారు. మనందరం కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిను మళ్లీ గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో మాదిరిగానే ఒకే భావజాలంతో పనిచేయాలని, చిత్తశుద్ధితో పార్టీ ఇచ్చిన ఆదేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలంతా ఏకమవ్వాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చురుగ్గా జరుగుతోందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు ఆరోగ్యశ్రీ వర్తించేలా పెద్దసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడు సంతోషంగా ఉన్నారని, జగన్ ఉన్నారన్న ధైర్యంతో అందరూ జీవిస్తున్నారని తెలిపారు.

వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలు రోడ్డున పడకుండా ఉంచినందుకు, పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకుండా అమ్మ ఒడి వంటి పథకాలు అమలు చేస్తున్నందుకు, పార్టీలకు అతీతంగా పథకాలు మంజూరు చేసినందుకు మళ్లీ జగనన్న గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన్‌రావు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, పీఏసీఎస్ చైర్మన్ గొండు కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీ వైభవం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయాలు, మండపాల వద్ద అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

\- శ్రీకాకుళం కల్చరల్



గుడివీధిలో మహాలక్ష్మిగా రాజరాజేశ్వరీదేవి



నక్కవీధిలో లలితా త్రిపుర సుందరిగా ఉమాదేవి



పాండ్రంగివీధిలో కామాక్షిదేవికి అలంకరణ



నానుబాలవీధిలో లలితాదేవిగా విజయదుర్గ



మొండేటివీధిలో మహాచండీగా లలితాదేవి



బాకర్‌సాహెబ్‌పేటలో మహాలక్ష్మిగా దుర్గామహాలక్ష్మీ

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు



రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

జి.సిగడాం: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు అన్నారు. మండలంలో దవళపేట గ్రామ శ్మశాన వాటిక ఆక్రమణలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, మండల స్థాయి అధికారులకు గ్రామస్తులు చేసిన ఫిర్యాదుల మేరకు గురువారం గ్రామానికి వెళ్లి పరిశీలించారు. ఇంతవరకు తమ గ్రామంలో ఉన్న శ్మశానం వాటికకు వెళ్లేందుకు రహదారి లేకపోవడంతో ఇబ్బంది పడేవారమని, గ్రామానికి చెందిన కొంత మంది శ్మశానం వాటికలో కొంత భూమిని ఆక్రమించారని అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. శ్మశానికి వేసిన గ్రావెల్ రోడ్డును కూడా తవ్వేశారన్నారు. శ్మశాన వాటికకు అధికారులు హద్దులను గుర్తించి, రాళ్లు ఏర్పాటు చేశారు. ఎస్ఐ సామంతుల రామారావు, సర్వేయర్ కృష్ణారావు, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్‌ఓలు ఉన్నారు.

నేడు మండల సమావేశం

జి.సిగడాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మండల సర్వసభ్యుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ నిశ్చల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మీసాల సత్యవతి అధ్యక్షత వహిస్తారన్నారు. అధికారులు పూర్తిస మాచారంతో విధిగా హాజరుకావాలన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: సీపీఎస్‌ను రద్దుచేసి జీపీఎస్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం శ్రీకాకుళంలోని జ్యోతీరావు పూలే పార్కు వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొందూరు అప్పారావు, చౌదరి రవీంద్ర, అంపోలు షణ్ముఖరావు, బోనిగి శ్యాంకుమార్, ఎస్.కిషోర్ కుమార్, సనపల ఢిల్లీశ్వరరావు, ఉమాశంకర్, బమ్మిడి శ్రీరామ్మూర్తి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, విజయవాడలో జరుగుతున్న దీక్షలకు సీపీఎస్‌యూఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి భాస్కరరావు సంఘీభావం తెలిపారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం బుడుమూరు పంచాయతీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సచివాలయం భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సచివాలయాల ద్వారా గ్రామాల్లో మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు సబ్సిడీ విత్తనాలు అందుతున్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నానా రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, లుకలాపు శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతు సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, కింతలి రమేష్‌బాబు, ఎంపీడీఓ సురేష్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: అర్హులందరికీ సంక్షేమం అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం శ్రీకూర్మం పంచాయతీ దువ్వుపేటలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు లబ్ధిదారులకు పథకాల కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైసా అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అర్హతలు ఉంటే వలంటీరే ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని పథకం మంజూరు చేయిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి, ఇప్పుడున్న ప్రభుత్వానికి తేడా గమనించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, రాష్ట్ర అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్ గోరు అనిత, జేసీసీ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, అంధవరపు బాలకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, కోట రామారావు, ఊట అప్పలనాయుడు, బరాటం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న రమణ

జి.సిగడాం: గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బూరాడ వెంకటరమణ కోరారు. మండలంలోని వాండ్రంగి గ్రామంలో సర్పంచ్ సాకేటి నాగరాజు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం కార్యాచరణ ప్రణాళికల సమావేశంలో పాల్గొన్నారు. అవసరమైన చోట ఉపాధి పనులను గుర్తించి వేతనదారులుకు పనులు కల్పించాలన్నారు. ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, కార్యదర్శి వడగా గౌరీశంకరరావు, ఎఫ్ఏ మీసాల శ్రీనివాసరావు, గ్రామ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

జి.సిగడాం: మండలం పరిధిలో దేవీ నవరాత్రులు, షిర్డీ సాయిబాబా ఆలయం ప్రాంగణంలో గురువారం భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. షిర్డీసాయి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న భక్తుల ఆర్థిక సాయంతో ఆనందపురం గ్రామంలో గురువాం నారాయణసేవ ఏర్పాటు చేశారు. భక్తులు చిత్తిరి మోహన్, బూరాడ వెంకటరమణ, కర్రి వైకుంఠేశ్వరావు, మక్క జానికి, శారద, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

గ్రంథాలయాలతో విజ్ఞానం



మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్ శ్రీనివాసాచార్యులు

ఎచ్చెర్ల: గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం సంపాదించుకోవాలని రీసోర్స్ పర్సన్ అరవల్లి శ్రీనివాసాచార్యులు తెలిపారు. దసరా సెలవల సందర్భంగా లావేరు గ్రంథాలయ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంచుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి మురపాక శ్రీనివాసరావు, గడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే వైద్య సేవలు



రణస్థలం: జే.ఆర్.పురంలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: మందుల కిట్లను రోగులకు అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: లంకాంలో వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని జే.ఆర్.పురం-2 గ్రామ సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిపుణులైన వైద్యులతో గ్రామాల్లోనే పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఉచితంగా మందుల అందించడంతోపాటు అన్నీ రకాల వైద్య పరీక్షలు చేపడుతున్నారన్నారు. ఎంపీడీఓ రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెద రామినాయుడు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

బుడుమూరులో..

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని బుడుమూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ఉచితంగా మందులు, వైద్యం అందించడంతో పాటు సలహాలు ఇవ్వడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, లుకలాపు శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, కింతలి రమేష్‌బాబు, ఎంపీడీఓ సురేష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందాలి

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం పరిధిలో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కొత్తపేట గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, వైద్యసేవలు పరిశీలించారు. పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ముద్దాడ లక్ష్మణ, సర్పంచ్ బొడ్డేపల్లి గజలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు గురుగుబెల్లి నర్సింగరావు, నాయకుడు బోర గన్నయ్య పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా పనిచేయాలి

ఎచ్చెర్ల క్యాంపస్: మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని ఎచ్చెర్ల ఎంపీపీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు మెరుగ్గా అందాలన్నారు. పీహెచ్‌సీలో ఓపీ పెరగాలని, అవసరమైన వ్యాక్సిన్‌లు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ రమాదేవి, వైద్యాధికారి కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు తండ్యాన లక్ష్మణరావు, నేతింటి సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు. లంకాం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రుప్పదివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, సర్పంచ్ లలిత రవికుమార్, బగాది మనోజ్‌కుమార్, పార్టీ నాయకులు గంగు నరేంద్రకుమార్, యజ్జల గురుమూర్తి, చల్లా రాజారావు, జరుగుల్లు విశ్వనాథం, తహసీల్దార్ ఎస్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.